www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 17 డిసెంబర్ 2022
5
చిత్తూరు

ఐసిడిఎస్‌లో 82 పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఐసిడిఎస్ చిత్తూరు జిల్లా పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు 14, అంగన్వాడి సహాయకులు 54 మొత్తం 82 పోస్టులకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భర్తీ చేసేందుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు శిశు సంక్షేమ శాఖ పీడీ నాగశైలజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల కోసం స్థానిక సిడిపిఒ కార్యాలయాలను సంప్రదించాలని కోరారు. ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక సిడిపిఒ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం స్థానిక సిడిపివొ కార్యాలయాలను సంప్రదించాలని తెలిపారు.

రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లా యంత్రాంగం తుపాను సమయంలో ముందుగానే అప్రమత్తంగా ఉండడంతో చాలావరకు నష్టాన్ని నివారించగలిగామని, అదేవిధంగా తుఫాన్ తర్వాత ప్రభావిత గ్రామాలలో అత్యద్భుతంగా పనిచేయడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్త మయ్యిందని, అదేవిధంగా తుపాను అనంతరం పంట నష్టాన్ని అంచనా వేయడంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది తీరు అత్యద్భుతంగా ఉందని గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. ఏ పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ కేవైసీ, ఈ క్రాప్ బుకింగ్ చేసుకోని వారికీ తగిన న్యాయం జరుగుతుందని అన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు బాధ్యతతో పనిచేయడం వల్ల కొంతవరకు తుపాను నష్టాన్ని తగ్గించగలిగామని, సోమవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారన్నారు. ఇప్పటికీ ఎవరైనా

వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

ఆర్బికే పరిధిలో ఉన్న రైతులు పంట నష్టాన్ని నమోదు చేసుకోకపోతే రైతు భరోసా కేంద్రాలలో ఉన్న వ్యవసాయ సలహా మండలి సభ్యులకు తెలియజేయాలని లేదా ఉద్యోగులకు తెలియ జేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి 80శాతం సబ్సిడీతో జర్మినేషన్ చేసిన విత్తనాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఆర్‌బికే వ్యవస్థ అత్యద్భుతంగా పనిచేయడంతో రైతులకు చాలా ఇబ్బందులు తొలగాయని, పంట నష్టం నమోదుకు సకాలంలో చేయగలిగారని అన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ తర్వాత దెబ్బతిన్న ట్రాన్స్ ఫార్మర్లను రీప్లేస్ చేయడం జరిగిం దని, ఇంకా కొన్ని పోల్స్ మిగిలి ఉన్నాయని, త్వరలో వాటిని మార్చడం జరుగుతుందని వివరించారు. ఉద్యాన వన శాఖ ద్వారా మామిడి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన తరగతుల వల్ల రాబోవు కాలానికి మామిడిలో మంచి ఉత్పత్తులు సాధించేందుకు అవకాశం ఉంటుందని, అదేవిధంగా ఖర్చులు తగ్గించుకోవడానికి ఈ అవగాహనలో రైతులకు వివరించడం జరుగుతుందని జిల్లా ఉద్యానవనాధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకున్న వెంటనే ఇవ్వడం జరుగుతుందని, ఎరువులు సిద్ధంగా ఉంచడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ అన్నారు. ఈ సమావేశంలో సిరికల్చర్ అధికారిణి శోభారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - చిత్తూర్ అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు అన్నారు. శుక్రవారం చిత్తూరులో జిల్లాస్థాయి సమావేశం జరిగింది. జిల్లా నాయకులు కె.సురేంద్రన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలపై దాడి చేయడం, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులు పోరాటాలు చేస్తుంటే వాటిని ఉక్కుపాదంతో అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించకుండా దేశ సంపదను గుత్త పెట్టుబడిదారులైన అదానీ, అంబానీ లకు అప్పగించే పనిలో ఉందన్నారు. గుజరాత్ మోడల్ అనే పేరుతో దేశం మొత్తం అమలు చేస్తూ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అన్ని రకాల సంస్థలను అధికారికంగా అమలు చేయడానికి పూనుకోవడం దారుణం అన్నారు. దీంతో దేశంలో మత ఘర్షణలకు దారితీస్తోందన్నారు. దేశాన్ని గుత్త పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టేలా బిజెపి విధానాలు ఉన్నాయన్నారు. వీటిని తిప్పి కొట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీపీఎం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వర్షాలు కారణంగా ముందుగా చర్యలు చేపట్టడంలో అధికారులు మంచి ప్రయత్నాలు చేసినప్పటికీ నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. త్వరలో రాబోయే తుపానును ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఓబుల్ రాజు, భువనేశ్వరి, గిరిధర్‌గుప్తా, చైతన్య, ఈశ్వరయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య భద్రతకే మెడికల్ క్యాంపు : కలెక్టర్

కలెక్టరేట్ ఉద్యోగుల మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో ప్రధానంగా మహిళలలో అనీమీయా కేసులు లేకుండా చూడాలని చెప్పడం ద్వారా మొదట ఉద్యోగులలో అటువంటి సమస్యలు లేకుండా చూడడానికి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని స్పందన మీటింగ్ హాల్లో కలెక్టరేట్లో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం మెడికల్ క్యాంప్ నుకలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా మహిళల్లో అనీమియా సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అటువంటి సమస్యలు లేకుండా చూడడానికి ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాలక పరిధిలో పలు అభివద్ధి పనులకు నగరపాలక స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసింది. చిత్తూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జరిగింది. సమావేశంలో నగర కమిషనర్ డా. జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆర్. చంద్రశేఖర్, ఆర్.జి శ్రీకాంత్, బి.పూర్ణ చంద్రరావు, సి.శోభ, ఎ.జి సహదేవున్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ సాధారణ నిధులతో బీవీ రెడ్డి కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీలో బిటి రోడ్డు నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 7వ వార్డు, 16వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి టెండర్ల ఆమోదం, వార్డుల్లో అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం తయారుచేసిన అంచనాల ఆమోదం, విలీన పంచాయతీల్లో బోరు ఆపరేటర్లకు వేతనాలు, వాహనాల షెడ్డులోని నిరుపయోగ వస్తువులను వేలంపాట ద్వారా విక్రయించడానికి స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసింది. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఏసీపీ రామకష్ణుడు, డీఈలు రమణ, వెంకట ప్రసాద్, మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఎఈలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. శుక్రవారం ఉపాధ్యాయులు పలు సమస్యలపై నగర కమిషనర్ డా జె అరుణ ను కలిసి వివరించారు. నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేసిన నేపథ్యంలో పాత బకాయిలను చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించిన కమిషనర్... పెండింగ్ బిల్లులను పూర్తి చేయిస్తామని, మెడికల్ బిల్లులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, ఇతర బిల్లులు ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు జీతాల బిల్లులను జాప్యం లేకుండా సకాలంలో పూర్తిచేయాలని సహాయ కమిషనరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉమా మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ సావేరి సెమినార్ హాల్లో శుక్రవారం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ గురించి అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కే.బలవీర రెడ్డి ఫార్మర్ వైస్ ఛాన్సలర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ(ఎన్ఈపి) 2020 విద్యావ్యవస్థ రూపురేఖలను మార్చేస్తుందని తెలిపారు. విద్యతోపాటు విద్యార్థినులకు విలువలను నేర్పించాలని తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున మాట్లాడుతూ ర్యాంకింగ్స్ కోసం అధ్యాపకులకు సీడ్ మనీ ఇచ్చి పబ్లికేషన్స్ కోసం ప్రోత్సాహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డిఎం మమత, డీన్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దూర ప్రాంతాలకు బదిలీ చేస్తే ఎలా..?

డీఈఓ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ధర్నా

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: నగర పాలక సంస్థ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులను మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విలీనం చేసి వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపీటీఎఫ్ నేతృత్వంలో మున్సిపల్ ఉద్యోగులు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపీనాదం, మునాఫ్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మండల పరిషత్ పాఠశాలలో విలీనం చేయడం జరిగిందన్నారు. అయితే మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంతో రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను స్థానికంగానే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ప్రతీప్ కుమార్, కృష్ణమూర్తి, వినోద్ కుమార్, నాగరాజు, చిరంజీవి, శ్రీనివాసులతో పాటు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: విద్యా శాఖ చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలు అసంబద్ధంగా ఉన్నాయని యుటిఎఫ్ ఏపీటీఎఫ్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ హడావిడిగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టడంతో అనేకమంది ఉపాధ్యాయులు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయుల డేటా సక్రమంగా లేదని ఈ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెబ్సైట్ అసంబద్ధంగా ఉందన్నారు. సమగ్రంగా ఉపాధ్యాయుల డేటా లేకపోవడంతో అర్హులైన ఉపాధ్యాయులు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను పొడిగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు 4376 దరఖాస్తులు వచ్చాయి. శనివారానికి బదిలీల కోసం దరఖాస్తు చేసుకునే ఉపాధ్యాయుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు విద్యాశాఖ భావిస్తోంది. మరోవైపు ఫిజిక్స్ సబ్జెక్టులో ఐదో సెక్షన్‌లో రెండు పోస్టులు మాత్రమే చూపారని అలాగే ఎనిమిదవ సెక్షన్‌లో ఒక్క పోస్టు చూపడం ఏమిటని ఏపీటీఎఫ్ నేతలు గోపీనాదం, మున్ ఆఫ్ అహ్మద్ విద్యా శాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

19న 'రాజేశ్వరీవిలాస్ కాఫీ క్లబ్' గ్రాండ్ లాంచ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగు లోగిళ్లలో నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్ మెంట్‌కు కేరాఫ్ జీ తెలుగు. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన సూపర్‌హిట్ సీరియల్స్‌ను అందించిన జీ తెలుగు ఇప్పుడు రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ అనే సరికొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ కథ తన కుటుంబాన్ని ఎంతగానో ప్రేమించే రాజేశ్వరి ఓ కెఫెని నడుపుతూ తనకు తోచినంత ప్రతీ ఒక్కరికీ సాయం చేస్తూనే ఉంటుంది. రాజేశ్వరి పాత్రలో లిఖిత మూర్తి నటించింది. డిసెంబర్ 19 నుండి సోమవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం 2 గంటలకు ఈ సీరియల్ జీతెలుగులో ప్రసారంకానుంది.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముద్దాయిలు పరారీ

ప్రజాశక్తి -కార్వేటినగరం: కుప్పానిగుంట ఎర్రచందనం ప్లాంట్ వద్ద అక్రమంగా నరికిన ఎర్రచందనం దుంగలను శుక్రవారం వేకువ జామున కార్వేటినగరం ఆటవీశాఖ కార్యాలయం పరిధిలో స్వాధీనం చేసుకున్నారు. ఆటవీశాఖ అధికారి చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలిలా... కుప్పాని గుంట ప్రాంతాలో ప్రభుత్వ నర్సరీలోని ఎర్రచందనం చెట్లను వేకువజామున మూడు గంటలకు దుంగలు నరుకుతున్నట్లు కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బంది గుర్తించి సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో వారితో పాటు ప్లాంట్లోకి వెళ్లి గుర్తించేలోపు, అటవీశాఖ అధికారులు వస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎర్రదొంగలు నరికిన చెట్లను అక్కడే వదలి పరారయ్యారు. దీంతో ఆటవీశాఖ సిబ్బంది అటవీ ప్రాంతం మొత్తం గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకి తెలియకపోవడంతో సుమారు రూ.3లక్షలు విలువజేసే దుంగలను కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు. చెట్లను నరకడానికి దుంగలు వాడిన కొన్ని పరికరాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఓ చెప్పారు. వారి వెంట అటవీశాఖ సిబ్బంది పలువురు ఉన్నారు.

ఆటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

పరిసరాల పరిశుభ్రతను పాటించండి : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: ప్రశాంతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.ప్రకాశం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, ఓపీ రిజిష్టర్ మెయింటెనన్స్ గురించి తగు సూచనలు జారీ చేశారు. డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించి ఆశాలకు, ఎఎన్ఎంలకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతి ఇంటి లోపల పరిసరాలలో నీటి నిల్వలను పరిశీలించి లార్వాలను తొలగించాలన్నారు. ప్రత్యేకంగా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా లాంటి జబ్బులు ఈ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, వీటి నివారణ కొరకు తగిన జాగ్రత్తలు పాటించే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిస్ట్రిక్ట్ మలేరియా అధికారి ఎల్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృత్యుపాశాలుగా చెరువులు

మట్టి అక్రమ తరలింపుతో చెరువులు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ప్రకృతి సహజ సంపద కొల్లగొట్టడంతో ప్రజలు ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్నారు. ఆహ్లాదకరమైన గ్రామీణ ప్రాంతాల్లో నిండుకుండల్లా ఉండే చెరువులను చూసి ముగ్ధ మనోహరంగా ఆహ్లాదించాల్సిన ప్రజలు నేడు భయభ్రాంతులకు గురికావాల్సి వస్తోంది. కొంతమంది స్వార్థ లావాదేవీల కోసం అక్రమ మట్టి తరలింపుకు పాల్పడుతున్నారు. పచ్చని పొలాలకు నీరు అందించే చెరువులను కొల్లగొట్టి ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి ఇటుక బట్టీలకు, కర్మాగారాలకు మట్టిని తరలించడంతో లోతైన గుంతలు మృత్యుకూపాలుగా మారుతున్నాయి.

ప్రజాశక్తి - ఓజిలి

గ్రామాల్లో చెరువుల వద్ద బట్టలు ఉతకడం సర్వ సాధారణం.. యువత ఈత కొట్టేందుకూ సరదా చూపుతుంది. చెరువు నిండితే గ్రామంలో మహిళలు మధ్యాహ్నం వేళ పిల్లల్ని వెంట పెట్టుకుని చెరువు వద్దకు వెళ్లి బట్టలు ఉతికి ఆరబెట్టుకుని ఇంటికి వస్తుంటారు. అయితే ఎంతో ఆహ్లాదకరంగా కనిపించే చెరువులు ఇటీవల 'మట్టి మాఫియా' చర్యలతో మృత్యుపాశాలుగా మారుతున్నాయి. సరదాగా ఈతకు వెళ్లిన జనాన్ని, బట్టలు ఉతకడానికి వెళ్లిన మహిళలను పిల్లలతో సహా బలి తీసుకుంటున్నాయి. 'మట్టి మాఫియా' కబ్జాదారులు చెరువుల్లో లోతైన గుంతలు తవ్వి మట్టిని తరలిస్తుండడంతో అవి 'మృత్యు కుహరాలు'గా మారుతున్నాయి. తాజాగా ఓజిలి మండలం కొత్తపేట గ్రామంలో గురువారం విషాదం చోటు చేసుకుంది. కొత్తపేట గిరిజన కాలనీకి చెందిన కొట్లపాటి సునీత (32) గురువారం ఇద్దరు బిడ్డలు వైష్ణవి (9), వరుణ్‌తేజ్ (2)లను వెంట బెట్టుకుని సమీపంలోని చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్లింది. ప్రమాదవశాత్తు చెరువులో పడి ముగ్గురూ మృతిచెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. చెరువుల్లో గుంతలే ప్రాణాలు తీస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

ఓజిలి మండలంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. గత ఏడాది జూలై నెల మండలంలోని రాజుపాలెం చెరువులో పడి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మతి చెందారు. పిల్లలతో కలిసి చెరువు వద్ద బట్టలు ఉతుక్కుంటున్న సమయంలో లోతైన గుంట కనపడకపోవడంతో ముగ్గురు చిన్న పిల్లలు నీటి గుంటలో పడి మునిగిపోయారు. పిల్లలను రక్షించడానికి ప్రయత్నించిన పెద్దనాన్న తోపాటు నలుగురు మతి చెందారు. ఒకే ఇంట్లో నలుగురు మతి చెందిన సంఘటన అప్పట్లో సోషల్ మీడియాలో ,పత్రికల్లో సంచలనం సష్టించింది. మండల కేంద్రానికి చుట్టం చూపుగా వచ్చిన కుర్రాడు కొత్తచెరువు ప్రాంతంలో మలవిసర్జన కోసం వెళ్లి నీటి గుంటలో పడి మతి చెందాడు. ఇటీవల గ్రద్ధగుంట గ్రామంలో తండ్రి కొడుకు చెరువులోకి దిగి మతి చెందిన సంఘటన నెల గడవకముందే గురువారం కొత్తపేట గ్రామంలో గిరిజన కుటుంబానికి చెందిన తల్లితో సహా ఇద్దరు చిన్నపిల్లలు చెరువుల పడి మతి చెందారు. ఈ మతులన్నిటికీ కారణం చెరువుల్లో అధిక మట్టిని తొలగించడంతో ప్రమాదవశాత్తు చెరువుల పడి ప్రజలు మత్యువాత పడుతున్నారు.

ప్రభుత్వ అనుమతులతో చెరువుల్లో మట్టిని తరలించాలంటే నిబంధనలు ప్రకారం సుమారుగా రెండు లేక మూడు అడుగులు మట్టిని తొలగించాలి. అది కూడా ఒకే ప్రాంతంలో మట్టిని తొలగించకూడదు. కానీ మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోయి వారి ఇష్టానుసారంగా గతంలో మండల పరిధిలోని కాజువేడు ,మాచవరం , రాజుపాలెం, మానమాల, ముమ్మయిపాళెం ,గ్రద్ధగుంట , వివిధ గ్రామాల చెరువుల్లో మట్టిని పరిశ్రమలకు,ఇటుక బట్టీలకు, లే ఓట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో చెరువుల్లో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడడంతో మూగ జీవాలతోపాటు ప్రజల కూడా మత్యువాత పడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చెరువుల్లో మట్టి తరలింపులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

చెరువులో పడి మృతిచెందిన తల్లీపిల్లలు (ఫైల్)

శ్మశాన రగడ

రోడ్డుపైనే శవాన్ని ఉంచి నిరసన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఏళ్ల తరబడి ఉన్న శ్మశానాన్ని ఇంటి స్థలాల కోసం ప్లాట్లు వేసి కేటాయించడంతో శవాన్ని పూడ్చేందుకు స్థలం లేదంటూ రోడ్డుపై శవాన్ని ఉంచి నిరసనకు దిగారు. తవణంపల్లి మండలం సిద్ధం పల్లి గ్రామంలో ఓ వ్యక్తి శుక్ర వారం మృతి చెందారు. ఇతన్ని ఖననం చేసేందుకు గ్రామస్తులు శ్మశానానికి వెళితే ఆ స్థలంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కేటాయించిందంటూ పుణ్యసముద్రం గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆగ్రహించిన సిద్ధం పల్లి గ్రామస్తులు రోడ్డుపై శవాన్ని ఉంచి నిరసనకు దిగారు. ఎంతో కాలంగా ఉన్న శ్మశాన స్థలాన్ని ఇళ్ల స్థలాలకు కేటాయించడం ఏమిటని రెవెన్యూ అధికారుల తీరుపై సిద్ధంపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ స్థలం తమదేనంటూ పుణ్య సముద్రం గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తహాశీల్దార్ సుశీలమ్మ, ఆర్డీఓ రేణుక సంఘటనా స్థలానికి చేరుకొని రెండు గ్రామాల ప్రజలతో చర్చలు జరిపారు. ముందుగా శవాన్ని పూడ్చిన తర్వాత రెవెన్యూ లెక్కల ప్రకారం శ్మశాన స్థలం ఏ గ్రామానికి చెందుతుందో చెబుతామని హామీ ఇచ్చారు. తమకు న్యాయం చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదని సిద్ధంపల్లి గ్రామస్తులు శవంతో పాటు రోడ్డుపైనే బైఠాయించడంతో రెవెన్యూ అధికారులు గ్రామస్తులతో శాంతి చర్చలు జరుపుతున్నారు.

రోడ్డుపై శవాన్ని ఉంచిన సిద్ధంపల్లి గ్రామస్తులు

సహకార బంధు డిపాజిట్ పథకాన్ని వినియోగించుకోండి

డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - గంగాధర్ నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ, సహకార కేంద్ర బ్యాంకు కలిసి ప్రవేశపెట్టిన సహకార బంధు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గంగాధర నెల్లూరు డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్ర వారం బ్యాంకు బ్రాంచ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసిసిబి ద్వారా 7.25 శాతం ఆకర్షణీయమైన వడ్డీ 555 రోజులకే అందిస్తున్నట్లు, సీనియర్ సిటిజన్స్‌కు 8 శాతం వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. సహకార బంద్ డిపాజిట్ల సేకరణ డిసెంబర్ 16 నుండి 31వతేది లోపు వరకే ప్రజల నుండి స్వీకరిస్తున్నా మన్నారు. రీ ఇన్వెస్ట్‌మెంట్ డిపాజిట్లకు ప్రభావంతమైన వడ్డీ 7.70 శాతంగాను, అలాగే సీనియర్ సిటిజన్స్‌కు 8.54 శాతం వడ్డీని అందించనున్నట్లు చెప్పారు. డిసిసిబిలో పొదుపు చేస్తే ఇతర జాతీయ బ్యాంకుల కంటే అదనంగా వడ్డీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. డిపాజిట్లకు డి.ఐ.సి.జి.సి ఇన్సూరెన్స్ భద్రత ఉన్నట్లు తెలిపారు.



మేనేజర్ మహేష్ కుమార్

పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులే కీలకం

రామకుప్పంలో...

ప్రజాశక్తి-రామకుప్పం: పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులే కీలకమని.. ప్రజల్లోనే ఉంటూ పలు సమస్యలకు పరిష్కారం చూపాలని ఎంపీపీ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులకు.. ఎంపీటీసీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, జడ్పీటీసీ ఆర్.వి.నితిన్‌రాఘవరెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.
బంగారుపాళ్యం: స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అమరావతి సూచించారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులు, మండలస్థాయి అధికారులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలన్నారు. సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, సర్పంచులు వాణిప్రియ, ఉమాదేవి, భారతి, శ్రీహరి, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు శంకరయ్య చెంగల్‌రాయలు, అవంతి, నూర్‌అహ్మద్, గౌరీ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
పెద్దపంజాణి: గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికలపై సర్పంచులు, ఎంపీటీసీలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డెప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు సర్పంచులు ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, జడ్పీటీసీ సుష్మా బాగారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శంకరప్ప, సర్పంచులు రమేష్‌బాబు, చంద్రశేఖర్, రవికుమార్,

అఖిలా, చంద్రశేఖర్, ఎంపీటీసీలు పావణి, గురునాథ్, పరంధామ, చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, గణపతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో ప్రోటోకాల్ వివాదం

ప్రజాశక్తి–పెద్దపంజాణి: మండలంలో ప్రోటోకాల్ వివాదం మరోసారి వివాదం నెలకొంది. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివద్ధికి ప్రణాళికలపై సర్పంచులకు, ఎంపీటీసీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్పీటీసీ భర్త వైసీపీ మండల కన్వీనర్ గా ఉంటూ సభావేదికపై ఉండటంతో టీడీపీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తున్నారని టీడీపీ ఎంపీటీసీ, సర్పంచ్ కార్యక్రమాన్ని బహిష్కరించారు.

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

రామకుప్పంలో..

ప్రజాశక్తి-రామకుప్పం: వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శూన్యమని.. ప్రజలు వైసీపీపై తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని.. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ఈడిగ సాధికారిక సమితి సభ్యుడు చంద్రశేఖర్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెంకటాచలం అన్నారు. శుక్రవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రామకుప్పం మండలంలోని ముద్దనపల్లి, ఆవులకుప్పం గ్రామాల్లో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజు, వెంకటేష్, సుబ్రహ్మణ్యంనాయుడు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.
బంగారుపాళ్యం: ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత భావాలు ఏర్పడ్డాయని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంబకుప్పం, సెట్టేరి, ఈచినేరి, తుంబపాళ్యం పంచాయతీలలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రకాష్‌నాయుడు, ఉషారాణి, అనిల్, టీడీపీ నాయకులు కోదండయాదవ్, జనార్దన్‌గౌడ్, నాగరాజుగౌడ్, గిరిధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
వెదురుకుప్పం: మండలంలోని సద్దికూళ్లపల్లె గ్రామంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. టీడీపీ

బంగారుపాళ్యంలో..

మండలాధ్యక్షుడు కామసాని లోకనాథరెడ్డి, మీడియా కోఆర్డినేటర్ కిషన్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్, వాణిజ్య విభాగం జీడీ నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు బట్టే చాణిక్యప్రతాప్, వాణిజ్య విభాగం చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి బోడిరెడ్డి వెంకటరమణారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కోనేరు చెంగల్రాయరెడ్డి, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ టెర్మినల్ పరిశీలన

ప్రజాశక్తి-యాదమరి: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చిత్తూరు టెర్మినల్‌ను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ టెర్మినల్‌లో ఏర్పాటుచేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ డ్రిల్, బాంబు త్రెడ్ డ్రిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా యాదమరిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సదుపాయాలతో ఆటోమెటిక్ స్మార్ట్ టర్మినల్‌ను 2013లో ప్రారంభించారు. ఐఓసీఎల్‌లో 14 డీజిల్, పెట్రోల్ ట్యాంకులు ఉన్నాయి. ప్రమాదాల నివారణ కోసం రెండు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ఇక్కడ టెర్మినల్ మార్కెటింగ్ డివిజన్, పైప్‌లైన్ డివిజన్ ఉన్నాయి. వీటి పర్యవేక్షణలో భాగంగా ప్రతి ఆరునెలలకు ఓసారి జిల్లా అధికారులతో టెర్మినల్ భద్రత ప్రమాణాల దష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు ఎమర్జెన్సీ రిఫరెన్స్ డ్రిల్ ను అధికారులు పర్యవేస్తారు. ఈ పర్యవేక్షణలో భాగంగా

డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జిల్లా అధికారి రామకష్ణారెడ్డి, ఏఆర్‌ఏ ఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి పెద్దిరెడ్డి, చీఫ్ టెర్మినల్ మేనేజర్ అమితాబ్ సర్దార్, ఐఓసీఎల్ అసిస్టెంట్ మేనేజర్ ఆంజనేయులు, టెర్మినల్ సేఫ్టీ మేనేజర్ అఖిలేష్, యాదమరి తహసీల్దారు చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజ్, ఎస్సై సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మానవుని చేష్టల వల్లే అంతరించిపోతున్న జీవజాతులు

ప్రజాశక్తి- రామకుప్పం: జీవజాతులు అంతరించిపోవడానికి మానవుడు చేస్తున్న వికత చేష్టలే కారణమని జన విజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చల్దిగానిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రామలింగం అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు జీవవైవిధ్యం–పరిసరాల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివిధ నమూనాల ద్వారా మానవుడు పర్యావరణానికి హాని కలిగించి జీవజాతులకు నష్టాన్ని కలిగించే పనులను

వివరించారు. కార్యక్రమంలో నవత, జయప్ప, కవితా, సుమ, వినాయకులు, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ, శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాజ్‌వే పనులతో చెరువులకు నీరు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని చెరువులకు నీరు చేరేలా కాజ్ వే పనులను చేపట్టినట్లు ఎంపీడీవో రాజేంద్ర తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులకు నీరు చేరుతున్నాయన్నారు. అయితే కొన్ని చెరువుల్లోకి నీరు చేరకుండా డ్యామ్‌ల ద్వారా పక్కకు వెళతున్న చెరువులను గుర్తించామని.. పంచాయతీ కార్యదర్శులతో నీటిని చెరువుకు మళ్లింపు చర్యలు చేపట్టామని తెలిపారు. బొమ్మయ్యగారిపల్లి, గానుగచింత, జాండ్లవారిపల్లి గ్రామ పంచాయతీలలో కాజ్‌వే పనులను చేపట్టామన్నారు. బొమ్మయ్యగారిపల్లి శివాలయం వద్ద రోడ్డుకు పక్కనే కాజ్‌వే పనులను జేసీబీ సహాయంతో

పూర్తి చేశామని తెలిపారు. అలాగే జాండ్లవారిపల్లి, నాయిని చెరువు పనులను పూర్తిచేశారు. కార్యక్రమంలో జాండ్లవారిపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, ప్రత్యేకాధికారి రెడ్డెప్ప ఆచారి, పంచాయతీ కార్యదర్శులు హరిబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోనే ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు

ప్రజాశక్తి-చౌడేపల్లె: ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశాలను మండల కేంద్రాల్లోనే నిర్వహించాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ (బుజ్జికొండ) డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన మాట్లాడుతూ గతంలో సమావేశాలు మండల కేంద్రంలోనే నిర్వహించే వారని.. ప్రస్తుతం కొంతమంది దళిత నాయకులు గ్రామాల్లోకి వెళ్లే సాంప్రదాయాన్ని మొదలు పెట్టారన్నారు. ఒక గ్రామంలోనే సమావేశం ఏర్పాటు చేస్తే మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎలకపల్లి రాజేంద్ర, కూరపర్తి ఈశ్వర్, ముకుంద, మణి, మహేంద్ర, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి : డిహెచ్ఆర్ శర్మ

ప్రజాశక్తి – క్యాంపస్ : ఇంజనీర్లు, సైంటిస్టులు నేటి ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని డిహెచ్ఆర్ శర్మ పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో

ఆచార్యులకు, పరిశోధకులకు, ఎంటెక్ విద్యార్థులకు యుయస్‌లోని పుర్డ్యు విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన డిహెచ్ ఆర్ శర్మ 15, 16వ తేదీల్లో పరిశోధనల్లో నూతన అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. అంకుర దశలో ఉన్న కంపెనీలు, ఇంజనీర్లు, సైంటిస్టులు నేటి ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కనేందుకు మార్గాలు చెప్పారు. మేథోపరమైన సంపత్తి హక్కులు, వాణిజ్య సంబంధ హక్కులు, పేటెంట్ హక్కుల వంటి వాటిపై లోతైన విషయాలను వివరించారు. ఎస్వీయూకు ఆ విశ్వవిద్యాలయంతో వున్న అంగీకార ఒప్పందంలో భాగంగా వారు ఈ ఉపన్యాసాల నిచ్చారు. ఎస్వీయూ రూసా, రీసెర్చి డెవలప్ మెంట్ విభాగం ఈ ఉపన్యాసాలకు రూపకల్పన చేశారు. ఈ రెండు కార్యక్రమాలను ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్వీయస్ సత్యనారాయణ, డీన్ ఆచార్య విజయభాస్కర రావు, రూసా సిఇఓ వంశీరాయల్, ఆచార్య రమశ్రీ, ఆచార్య దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమం డా.హేమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులు అంగవైకల్యం అధిగమించాలి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: దివ్యాంగులు శారీరక, మానసిక అంగవైకల్యం అధికమిస్తే ఉన్నత స్థాయి సాధ్యమని బైరెడ్డిపల్లి బాలుర ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్ అన్నారు. ఆయన శుక్రవారం తన పుట్టినరోజును స్థానిక భవిత కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు ఆట బొమ్మలు, క్రీడా పరికరాలు, స్వీట్స్, కుర్చీలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఈఆర్పీ నిర్మల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్రౌపదీదేవి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట మహాభారత ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల వారి సన్నిధిలో శుక్రవారం ఘనంగా ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమానికి తర్లబయలు గ్రామానికి వాసుదేవరెడ్డి, జాకి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డి, చైర్మన్ హరినాథ్‌రెడ్డి, పెద్దల ఆంజనేయులురెడ్డి, కృష్ణారెడ్డి, సీతారామరెడ్డి, సోమసుందరరెడ్డి, గొడుగుచింత సర్పంచ్ బాబు, డాక్టర్ మధు, మునికృష్ణయ్య, పట్టాభిరెడ్డి, ఉభయదారులు కుటుంబ సభ్యులైన ఆంజనేయులురెడ్డి, రోహిణి, పునీత్, మోహిత్‌రెడ్డి, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వానం

ప్రజాశక్తి-పలమనేరు: ఈనెల 23, 24వ తేదీల్లో విజయవాడలో జరిగే 5వ ప్రపంచ రచయితల మహాసభలకు తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాథనాయుడుకు ఆహ్వానం అందింది. 23వ తేదీన నందమూరి తారకరామారావు సభావేదికపై జరిగే సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు ఆహ్వానం పంపారు.

పెరటికోళ్ల పెంపకంతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-పాలసముద్రం: పెరటికోళ్ల పెంపకంతో అధిక ఆదాయాన్ని పెంపకోవచ్చని ఎంపీడీవో విద్యాపతి తెలిపారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ఏపీఎం పరిమీస్వామి ఆధ్వర్యంలో 100 యూనిట్ల పెరటి కోళ్లను మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేఖర్‌యాదవ్, సర్పంచ్ అయ్యప్ప, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు అనుగుణంగా ఉపాధి పనులు

ప్రజాశక్తి-పాలసముద్రం: లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా ఉపాధి హామీ పనులు చేసుకోవాలని ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పంట కాలువ పునరుద్ధరణ, చెరువులో పూడికతీత, ఉద్యానవన పంటల సాగు, భూగర్భ జలాలు పెంపొందించే పనులు చేపట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు పెంపకోవచ్చని, బీడు భూములను సాగులోకి తీసుకురావచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో బాల, జేఈ అనూష, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు వెంటనే పరిష్కారం

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలో విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని ఎంపీపీ లతాబాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కేఎం పురం, కొటార్వేడు, అమ్మపల్లి క్రాస్, శెట్టిగుంట, కేశవకుప్పం గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ఏడీఈ నాగరాజు, ఏఈ రియాజ్ బాషాతో కలసి సందర్శించారు. రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలు విధిగా గుర్తించి వాటిని తొలగించడానికి కషి చేయాలన్నారు. కేఎం పురం వద్ద రోడ్డుపై ఉన్న లూప్ లైన్ ను మర్మతులు చేయాలని, చిత్తూరు – పుత్తూరు జాతీయ రహదారిలోని అమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదేశాల మేరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం శెట్టిగుంట ఎస్టీకాలనీని సందర్శించారు. దీంతో కత్తెరపల్లి రోడ్డు నుంచి శెట్టిగుంట గ్రామానికి సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విన్నవించడంతో స్పందించిన ఎంపీపీ వెంటనే ప్రణాళిక సిద్ధం చేసి రోడ్డు నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేశవకుప్పం సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్ వెంకటేష్, సుందర్‌రాజ్, జ్యోతి, ఎంపీడీవో మోహన మురళీ, పంచాయతీ కార్యదర్శి మనోజ్, నాయకులు పురంధర్, మురాజ్, విజియులురెడ్డి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ అన్నదాన కార్యక్రమానికి విరాళం



ప్రజాశక్తి-చౌడేపల్లె: మండలంలోని దిగుపల్లి పంచాయతీలో వెలిసిన ప్రముఖ శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి శుక్రవారం తిరుపతి నగరానికి చెందిన కోటేశ్వరరావు రూ.25,021 విరాళంగా అందించారు. చౌడేపల్లి మండలం కాటిపేరి గ్రామానికి చెందిన ఉమాపతి అనే భక్తుడు దేవస్థానం గోశాలకు ఆవును విరాళంగా ఇచ్చారు. ఛైర్మన్ శంకర నారాయణ మాట్లాడుతూ ఆలయ అభివద్ధిలో దాతలు, భక్తుల సహకారం మరువలేనిదన్నారు. అనంతరం దాతలకు ఈ.ఓ చంద్రమౌళితో కలిసి దేవస్థాన మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు.

అమరరాజాలో యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-యాదమరి: అమరరాజా సంస్థ మద్దతుతో రాజన్న ట్రస్టు ఆధ్వర్యంలో 2014 లో అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో స్థాపించినట్లు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ డీన్ రవికుమార్ తెలిపారు.

శుక్రవారం ఆయన విలేకర్లలో మాట్లాడుతూ ఇప్పటివరకు సంస్థ ద్వారా 1561 మంది నిరుద్యోగ యువతకు ఇవ్వడం జరిగిందనాన్నారు. 1561 మందికి అమరరాజా సంస్థలో పర్మనెంట్ ఉద్యోగ అవకాశం కల్పించామని.. ప్రస్తుతం 14వ బ్యాచ్‌లో 1000 మంది నిరుద్యోగ యువత శిక్షణ పొందుతున్నట్లు పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్ చదివిని నిరుద్యోగ యువతీ యువకులకు అడ్మిషన్లు ప్రారంభించామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ.7,500 నుంచి రూ.11,853 వరకు పరిమిత వేతనం ఇస్తామన్నారు. ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఫోన్‌నంబర్లు 9100477371, 9704406884, 9739290499 లను సంప్రదించాలని కోరారు.

కమ్మనపల్లిలో ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని పిల్లలకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని.. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోత్స్న, పద్మ, విజయమ్మ, శకుంతల, మహిళా పోలీస్ ఉష పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త సుహాసినికి పదోన్నతి

ప్రజాశక్తి–రొంపిచెర్ల: రొంపిచెర్ల క్రాస్ అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న గుర్రం సుహాసిని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి లభించింది. గత 15 ఏళ్లగా అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న ఆమె రెండు నెలల క్రితం ప్రభుత్వం నిర్వహించిన గ్రేడ్–2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఈమె చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టులో సూపర్‌వైజర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్థానిక గ్రామ సచివాలయాన్ని తహసీల్దార్ హనుమంతు నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని.. సచివాలయ సిబ్బంది పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన వారికి సంక్షేమ కార్యక్రమాలు అందించాలని సూచించారు. స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, అరీఫా, రైతులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి బైరెడ్డిపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందగా.. నలుగురు గాయపడిన సంఘటన బైరెడ్డిపల్లి మండలంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బెంగళూరులోని కేఆర్‌పురానికి చెందిన ఓ కుటుంబం కారులో మండలంలోని

విరపాచిపురం గ్రామంలో పక్షవాతానికి మందు తీసుకుని బెంగళూరుకు తిరుగు ప్రయాణమయ్యారు. కైగల్ బ్రిడ్జి వద్ద మంచులో అదుపుతప్పి టాటా ఏసీ వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సంగీతసింగ్(60) అక్కడికక్కడే మృతిచెందగా.. హరుసన్‌సింగ్(28), రత్నయాదవ్(26), ఇలియాస్ ఖాన్(85) స్వల్ప గాయాలతో బయటపడ్డారు. టాటా ఏసీలో ప్రయాణిస్తున్న దేవదొడ్డి గ్రామానికి చెందిన గోవిందరాజులు(56) గాయపడ్డాడు. టాటా ఏసీ డ్రైవర్ పరారీలో ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన వారిని బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో కుప్పంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పలమనేరుకు తరలించి ఎస్సై వెంకటనరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఏనుగు మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యుదాఘాతంతో ఆడ ఏనుగు మృతిచెందిన సంఘటన మండలంలోని కీరమంద గ్రామ సమీపంలో చిన్నప్ప మందడి వ్యవసాయ మోటారు వద్ద గురువారం రాత్రి జరిగింది. అటవీశాఖ అధికారు కథనం మేరకు.. ఏనుగుల గుంపు కీరమంద సమీపంలో సంచరిస్తుండగా చిన్నబ్బమందడి బోరు మోటారుకు అమర్చిన విద్యుత్తు తీగలను ఏనుగు తొండంతో లాగడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. జిల్లా అటవీశాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి, తహసీల్దారు బెన్‌రాజ్, అటవీశాఖ సిబ్బంది పరిశీలించారు.

ఆలయ నిర్మాణ పనుల తనిఖీ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలోని పెద్దమల్లెల పంచాయతీ బెస్తపల్లి సమీపంలో నిర్మిస్తున్న మాధవరాయస్వామి ఆలయ నిర్మాణ పనులను ఎండోమెంట్ డీఈఈ శ్రీనివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని సుమారు రూ.3 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆలయాన్ని అన్ని హంగులతో అభివద్ధి చేస్తామన్నారు. ఆలయ ధర్మకర్త ధర్మాచారి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో ఆలయ నిర్మాణం రూపుదిద్దుకుంటోందన్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఏఈ ఆనంద్, కాంట్రాక్టర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానంద స్వామీజీ ట్రస్టు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: పేద విద్యార్థుల విద్యాభివద్ధికి చిత్తూరు నగరానికి చెందిన బ్రహ్మానంద స్వామీజీ సేవా సమితి ట్రస్టు సేవలు అభినందనీయమని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని కోటాగరం ఎట్టేరి, ఒడ్డుపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన 56 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద స్వామీజీ ట్రస్టు ప్రెసిడెంట్ బ్రహ్మానందం మాట్లాడుతూ ట్రస్టు తరపున పేదలు మరణించిన సమమంలో అంత్యక్రియల కోసం తమవంతు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, హెచ్‌ఎం శైలజ , టీచర్లు లక్ష్మీదేవి, సంతోష్ కుమారి, సుకుమారి, అనిత, ట్రస్టు ట్రెజరర్ స్వర్ణలత, మెంబర్లు ఇంద్రశేఖర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, రోహిత్‌కుమార్, దయానందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జయరామన్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం 64.పెద్దూరు పంచాయతీ కారుముట్ల సమీపంలో తనీఖీలు చేస్తుండగా కుప్పం మండలం పల్లర్లపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జునతోపాటు కుమారుడు నారాయణమూర్తి ద్విచక్రవాహనంపై రూ.34 వేలు విలువైన కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మునిస్వామి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE :: NAGARI
O.S.NO. 36 OF 2021

Between:
Garram Ravi, S/o Gurram Subramanyam Naidu
Ramapuram Village, Nagari Mandal, Chittoor District, A.P., ... Plaintiff
And:
Gurram Parthasaradhi and another ... Defendants

SUIT SUMMONS TO THE 1st DEFENDANT BY PUBLICATION

To
Gurram Parthsarathi S/o Late Gurram Subramanyam Naidu, Ramapuram Village, Nagari Mandal, Chittoor District, A.P.
Sir,
Please take notice that the plaintiff has filed the above suit for grant of permanent inunction restating the defendants in anyway interfering with the plaintiff peaceful possession and enjoyment of the suit properties.
Please take notice that your hereby directed to appear on the 18.01.2023 at 1030 AM. before this Hon'ble court. If you fail to appear on that day either in person or through advocate the matter will be decided as exparte and next step will be ordered in the above suit.

This is order of this Hon'ble court.
V. UDHAYA KUMAR, B.Com., B.L.,
Advocate for Plaintiff.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE :: NAGARI
I.A.NO. 94 OF 2021
O.S.NO. 36 OF 2021

Between:
Garram Ravi, S/o Gurram Subramanyam Naidu
Ramapuram Village, Nagari Mandal, Chittoor District, A.P., ... Petitiomner/ Plaintiff
And:
Gurram Parthasaradhi and another ... Respondents/Defendants

NOTICE TO THE 1st RESPONDENT/ DEFENDANT BY PUBLICATION

To
Gurram Parthsarathi S/o Late Gurram Subramanyam Naidu, Ramapuram Village, Nagari Mandal, Chittoor District, A.P. **R1**
Sir,
Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. for grant of interim inunction restating the respondent/defendants in anyway interfering with the petitioner/plaintiff peaceful possession and enjoyment of the suit properties.
Please take notice that your hereby directed to appear on the 18.01.2023 at 1030 AM. before this Hon'ble court. If you fail to appear on that day either in person or through advocate the matter will be decided as exparte and next step will be ordered in the above I.A.NO. 94/2021 in the suit.

This is order of this Hon'ble court.
V. UDHAYA KUMAR, B.Com., B.L.,
Advocate for Petitioner/Plaintiff.